# స్వామివారి నిత్య అన్నదానానికి లక్ష రూపాయలు విరాళం

**సింహాచలం, పెన్ పవర్, జూలై 7**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం, విజయనగరం, కామాక్షినగర్ కు చెందిన పంగనామాల వేంకట శోభనా చలపతిరావు దంపతులు స్వామివారి నిత్య అన్న ప్రసాదమునకు రూ. లక్ష రూపాయలు తన తండ్రి గారైన గాడేపల్లి భాస్కరరావు పేరున సంవత్సరంలో ఒక రోజు అన్న ప్రసాదం జరిపించాలని, తన తల్లి గాడేపల్లి రుక్మిణి పేరున అన్న ప్రసాదము జరిపించాలని, 87 వేల రూపాయలు నగదు రూపంలో పిఆర్ఓ ఆఫీస్ నందు డొనేషన్ కౌంటర్లో నగదు చెల్లించిన్నారు. పిఆర్ఓ నాయుడు డొనేషన్ గుమాస్తా సాంబమూర్తి వీరికి బాండ్ అందజేశారు. మరియు యాలల బాలకృష్ణ స్వామివారి నిత్య అన్నప్రసాదమునకు రూ. లక్ష 116లు నగదు



రూపములో చెల్లించినారు. వీరికి స్వామి వారి దర్శనము కప్పస్తం ఆలింగనము, తదుపరి వేద పండితులచే వేద ఆశీర్వచనము ఇచ్చి, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, ఆలయ పర్యవేక్షణాధికారి రమణ స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# నేత్రపర్వంగా శ్రీ జగన్నాథుని రథోత్సవం



**విశాఖ సిటీ,పెన్ పవర్ ,జూలై 07 :**

టౌన్ కొత్త రోడ్లోని శ్రీ జగన్నాథ స్వామి వారి తొలి రథయాత్ర నేత్రపర్వంగా జరిగింది.సుభద్ర శాంతి కల్యాణం అనంతరం ఆదివారం ఉద యం శ్రీ జగన్నాథ స్వామివారిని ఆలయం నుండి మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయం బయట ఉన్న రథంపై వేంచేయించా రు. ఆ తర్వాత రథం పై ఉన్న శ్రీ జగన్నాథస్వా మి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించాక భక్తు లకు దర్శనం కల్పించారు. పెద్ద సంఖ్యలో భక్తు లు శ్రీ జగన్నాథ స్వామి వారి దర్శించుకున్నా రు.రథయాత్రను ప్రారంభించేందుకు ఆదివారం మధ్యాహ్నం దేవస్థానం వద్దకు విచ్చేసిన విశాఖ పట్నం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు,వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన రథంపై వేంచేసి యున్న స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మె ల్యే గణబాబు,విశాఖపట్నం దక్షిణ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సీతంరాజు సుధాకర్ కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగ తం పలికారు. రథంపై వేంచేసియున్న శ్రీ



జగన్నా థ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ లు రథం వద్ద కొబ్బరికా యలు కొట్టి రథంకు కట్టిన తాడును ముందుకు లాగి రథయాత్రను ప్రారంభించారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య రథం మెయిన్ రోడ్డు గుండా చౌల్ట్రీ వద్దకు చేరుకుంది. ఈ రథాన్ని శ్రీ ఎంబర్మన్నార్ స్వామి దేవాలయం, శ్రీకోదండరామస్వామి ఆలయాల్లో వేంచేసియు న్న శ్రీ జగన్నాథుని రథాలు అనుసరించాయి. ఈ రథయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. దీంతో మెయిన్ రోడ్డులో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.శ్రీహరి భక్త సేవా సంఘంతో పాటు ఇతర సంస్థలు ఈ రథయాత్రలో పాల్గొని హరి నామ సంకీర్తనలు ఆలపించాయి. పెద్ద ఎత్తున సాంస్కృతి కార్యక్రమాలు జరి గాయి. ఈ వేడుకల్లో దేవ స్థానం ఫెస్టివల్ ఆఫీసర్ మరియు దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష, ఆలయ ఎగ్జిక్యూట్ ఆఫీసర్ టి.రాజగో పాల్ రెడ్డి, ఎం బర్ మన్నార్ స్వామి ఆల య ఈఓ నీలిమ, కరక చెట్టు పోలమాంబ ఆలయ ఈఓ కె.గాయత్రి, కార్పొరే టర్లు విల్లూరి భాస్కరరావు ఉరుకూటి నారాయణ రావు, సింహాచలం దేవ స్థానం మాజీ ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు, ఆలయ అర్చకులు పి. జగన్నాథా చార్యులు, పి. రంగనా థాచార్యులు, సురేష్ వివిధ దేవస్థానాల సిబ్బం ది,తెలుగుదేశం మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

### తొలి నిర్ణయం అదుర్స్...

# "మణ్యం బాస్"

**మణ్య ప్రక్షాళన దిశగా "శ్యామ్ ప్రసాద్"**

**నేటి నుంచి మరలా పార్వతీపురం ఐటీడీఏ పీఓ గ్రీవెన్స్**

**ఐటీడీఏ ఖజానా ఖాళీ చేసిన "అవినీతి కూర్మనాథ్"**

**ఐటీడీఏ నిధులు మల్లింపులో పలు ఆరోపణలు**

**మణ్య సోషల్ మీడియాలో "ప్రతీ సోమవారం ఐటీడీఏ గ్రీవెన్స్"**

**ఆదివారం తెగ చక్కర్లు -సంతోషం వ్యక్తం చేస్తున్న గిరి ప్రజా**



**పార్వతీపురం పెన్ పవర్ జూలై 7**

పార్వతీపురం మణ్యం జిల్లా రెండో కలెక్టర్ గా ఆదివారం ఉదయం ఏ. శ్యామ్ ప్రసాద్ భాధ్యతలు చేపట్టారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్ శోబిక జిల్లా కలెక్టరేట్ వద్ద సాదరంగా ఆహ్వానించారు. కుటుంబ సమేతంగా, వేద పండితుల మంత్రోచ్చారణతో ఆశీర్వచనాలు తీసుకుని తన ఛాంబర్లో భాద్యతలు చేపట్టారు. మణ్యం జిల్లా సామాజిక మాధ్యమాల్లో మరి ముఖ్యంగా గిరి సోషల్ మీడియాలో ఆదివారం సాయంత్రం ఒకటే వార్త తెగ చక్కర్లు కొడుతుంది. మరలా పార్వతీపురం ఐటీడీఏలో గ్రీవెన్స్ సోమవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తారని. గత కొన్ని ఏళ్లుగా పార్వతీపురం ఐటీడీఏలో గ్రీవెన్స్ నిర్వహించడం లేదు. అంతా కలెక్టరేట్ కు వెళ్లవలసిందే. ఇక్కడ గతంలో ఐటీడీఏ పీఓగా పనిచేసిన కూర్మనాథ్ ఐటీడీఏ నిధులను నిల్ చేశారని, తప్పుడు మార్గంలో నిధులు మల్లించారని ఆరోపణలు ఉన్నాయి. అతని తర్వాత ఐటీడీఏ పీవోగా విధులు చేపట్టిన యువ ఐఏఎస్ అధికారి చిమ్మని విష్ణు చరణ్ కు ఐటీడీఏలో నిధులు లేకపోవడంతో గిరి జీవులకు మేలు చేసే అవకాశం లేకుండా పోయింది. నూతన "మణ్య బాస్" నేటి నుంచి పార్వతీపురం ఐటీడీఏ గిరి మిత్ర సమావేశ మందిరంలో గిరి గ్రీవెన్స్ నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మణ్య పెద్దలు, మహిళలు, యువత హర్షం చేస్తున్నారు. ఏ ముహూర్తాన మణ్య కలెక్టరేట్ లో అడుగు పెట్టారో గిరి ప్రజా చెవులకు సంతోషకరమైన వార్తను వినిపించారు నూతన మణ్య కలెక్టర్. అందుకే అంటున్నారు మణ్య ప్రజా... తొలి నిర్ణయం అదుర్స్..."మణ్యం బాస్" అని.

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ

# జన్మదిన వేడుకలు



**గాజువాక: పెన్ పవర్, జూలై 07**

మహా విశాఖ నగరపాలక సంస్థ 75 వ వార్డు పెద గంట్యాడ జంక్షన్ వద్ద విశాల విశాఖ మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మార్పుడి పరదేశి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 35 పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా పెదగంట్యాడ జంక్షన్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం పరదేశి చేతుల మీదగా కేక్ కటింగ్ చేపట్టడం జరిగింది అనంతరం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు పెద గంట్యాడ జంక్షన్ వద్ద మరియు, సీతానగరం ఎస్సీ కాలనీ వద్ద, ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేస్తూ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచుకొని కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది మందకృష్ణ మాదిగ గత 35 సంవత్సరాల నుండి ఎబిసిడి వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేశారు అవి మధ్యలో చంద్రబాబు నాయుడు ఏ బి సి డి వర్గీకరణ చేశారు దాని తర్వాత పార్లమెంట్లో ఆమోదం లేకుండా రాష్ట్రపతితో ఆమోదం చేయడం వల్ల ఐదు సంవత్సరాలు ఏబిసిడి వర్గీకరణ దీనిని పార్లమెంట్లో ఆమోదం లేదని మా సోదరులు దానిని సుప్రీంకోర్టులో రద్దు చేయడం జరిగింది దానిని మల్ల మందకృష్ణ మాదిగ ఏబిసిడి వర్గీకరణ కోసం ఇంకా ఉద్యమం చేపట్టడం జరుగుతుంది మొన్న కూటమికి సపోర్ట్ చేసి మందకృష్ణ మాదిగ వర్గీకరణ అవుతుందని ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగింది హామీ ప్రకారం వర్గీకరణ జరగాలని ఏబిసిడి వర్గీకరణ జరిగితే మాదిగ దళితు సోదరులందరు కలిసి చదువుకున్న విద్యార్థి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఈ యొక్క వర్గీకరణ కోసం మాదిగ సోదరులందరూ కూడా వర్గీకరణ కూడా ఎదురు చూడడం జరుగుతుంది నరేంద్ర మోడీ , చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ , హామీ ఇచ్చారు కావున మాటమీద నిలబడాలని కోరడం జరుగుతుంది మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా అన్ని గ్రామాల్లో కూడా కేకు కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారేడుపూడి పరదేశి, దేవపల్లి సంపూర్ణం, పెద్దాడ వెంకటరమణ, టేకేటి శ్రీను, డాక్టర్ రాజారావు, కనితి వెంకటేష్, పెద్దడ సోమినాయుడు, అత్తటి రవికుమార్, కనితి వెంకటరావు, కనిత ఈశ్వరరావు, కణితి మహేష్, కనితి శ్రీను , నర్సింగరావు , పెద్దడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మణ్యం చెరువుల రక్షకుడు "విజయ్ చంద్ర"

**చరిత్రలో చెరువులపై ఎమ్మెల్యే సేవలు పదిలం**

**చెరువుల్లో ఆక్రమణలు తొలగించేందుకు ఎమ్మెల్యే చేసిన సేవలు దేశమంతటికి చాటి చెబుతాం**

**పార్వతీపురం ఎమ్మెల్యేను అభినందించిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు**





**పార్వతీపురం పెన్ పవర్ జూలై 7**

పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చెరువుల్లో ఆక్రమణలు తొలగించేందుకు చేపట్టిన చర్యలు పార్వతీపురం చరిత్రలో శాశ్వతంగా నిలిచి ఉంటాయని, మణ్యం చెరువుల రక్షకుడు "విజయ్ చంద్ర" అని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు జాగారపు ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, ఉపాధ్యక్షులు రేజేటి దయామణి, పట్టణ అధ్యక్షులు శిగడాం భాస్కరరావు తదితరులు అన్నారు. పార్వతీపురంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆదివారం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రను కలిసి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చెరువుల్లో ఆక్రమణలు తొలగించేందుకు చేపట్టిన చర్యలపై అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి చేపట్టని నీటి వనరుల పరిరక్షణ చర్యలు చేపట్టి అందరికీ ఆదర్శప్రాయమయ్యారన్నారు. ఇప్పటికే బెంగళూరు, ఢిల్లీతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లో పలు ప్రాంతాలలో తాగునీటి కొరత వేధిస్తోందన్నారు. నీటి కొరతకు ప్రధాన కారణం నీటి వనరులైన చెరువులు, గెడ్డలు, కాలువలు తదితరవి ఆక్రమించడమే అన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండే చెరువులు, గడ్డలును ఆక్రమించి పక్కాభవనాలు నిర్మించడం వల్ల నీరు నిల్వలేక, జలచక్రం జరగక, ఋతువులు గతి తప్పి ఎండలు అధికమై సకాలంలో వర్షాలు కురవడం లేదన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నారు. పశుపక్ష్యాలు, జలజీవరాసులు కనుమరుగవుతున్నాయన్నారు. ఆ విషయాన్ని అర్థం చేసుకున్న పార్వతీపురం ఎమ్మెల్యే తన తొలి ప్రయత్నం భావితరాలకు భవిష్యత్తు నిచ్చే నీటి వనరులను కాపాడేందుకు కంకణం కట్టుకోవడం అభినందనీయమన్నారు. ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి తరపున వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పార్వతీపురం ఎమ్మెల్యే నీటి వనరుల సంరక్షణలో చేపట్టే చర్యలు దేశమంతటా చాటి చెబుతామన్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్రని ప్రతి పాలకులు, అధికారులు ఆదర్శంగా తీసుకొని నీటి వనలను సంరక్షించాలన్నారు. చెరువులను కబ్జా చేసే దుష్టశక్తులను ధైర్యంగా ఎదిరించే ఎమ్మెల్యే ధైర్యాన్ని వారు అభినందించారు. అలాగే మిగతా చెరువులో ఉన్న కట్టడాలను కబ్జాలను తొలగించెందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భావితరాలకు మనము ఇచ్చేది కేవలం నీటి వనరులేనని వాటిని రక్షించేందుకు తన శాయి శక్తుల శ్రమిస్తానన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన దగ్గరకు వచ్చేవారు పువ్వులు, శాలువలు, పూల బొకేలు వద్దని, పిల్లలకు, వృద్ధులకు, అనాథ మహిళలకు పనికొచ్చే పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, దుప్పట్లు, చీరలు తీసుకురమ్మని చెప్పడం ఎమ్మెల్యే మానవత్వానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా వారు కొన్ని చీరలను పేద స్త్రీలకు అందజేయాలంటూ ఎమ్మెల్యే కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మానవ సేవ స్ఫూర్తిని నింపుతున్న నారాయణ సేవ సంస్థాన్

### లింబ్స్ ఫిట్మెంట్ క్యాంప్ లో జీవీఎల్ నరసింహారావు

**విశాఖ సిటీ పెన్ పవర్ జులై 07**

రాజస్థాన్ ఉదయపూర్ కు చెందిన నారాయణ సేవా సంస్థ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమం ఆదివారం పోర్టు ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు ప్రశాంత్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు హాజరై ప్రసంగించారు ప్రపంచ వ్యాప్తంగా వివిధ చోట్ల వికలాంగులైన వారికి ఉచిత సేవలు అందిస్తూ వారి జీవితాల్లో వెలు గు రేఖలు నింపడం ముదావహం అన్నారు. విశాఖపట్నంలో సుమారు 350 మందికి శిబిరం ద్వారా ఉచిత కృత్రిమ అవయవాలను పంపిణీ చేయడం అభినందనీ యమని ఈ సందర్భంగా అధ్యక్షున్ని ప్రశంసించారు. కార్యక్రమాన్ని మాజీ శాసన






మండలి సభ్యుడు పి.వి.ఎన్ మాధవ్, బిజెపి పార్లమెం టరీ పార్టీ నగర అధ్య క్షుడు మేడపాటి రవీందర్ రెడ్డి పలు రాజస్థానీ, స్వచ్ఛంద, మార్వాడి సంస్థల ప్రాతినిధ్యంతో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సంస్థ చేపట్టే కార్యక్రమాల గురించి అధ్యక్షుడు ప్రశాంత్ అగర్వాల్ మాట్లాడుతూ రాజస్థాన్లో తమకు 1100 పడకల ఆసుపత్రి నిర్వహిస్తున్నామని, జర్మనీ టెక్నాలజీతో రూపొందిస్తున్న కృత్రిమ చేతులు, కాళ్లు తయారు చేసేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతిరోజు 80 నుంచి 100 ఆపరేషన్లు చేయడంతో పాటు అనేకమంది వికలాంగులైన వారికి ఉచితంగా వసతి, భోజనం, వారికి కావలసిన ఆర్థిక వనరులు సమకూరుస్తూ 39 సంవత్సరాలుగా సేవలందిస్తున్నామన్నారు. తమ సేవలను గుర్తిస్తూ ప్రపంచవ్యాప్తంగా వివిధ సంస్థలు కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు అవార్డులు, రివార్డులతో సత్కరించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కందుల నాగరా జు, విజయానంద్ రెడ్డి, బిజెపి శ్రీకాకుళం ఇంచార్జి భాగ్చంద్ అగర్వాల్, సుమన్ ప్రకాష్ శ్రావగి, రాజ్కుమార్ శర్మ (స్థానిక కార్డినిటర్), అశోక్ అగర్వాల్, కె గుప్త లయన్స్ క్లబ్ ప్రెసి డెంట్, జబర్ సింగ్ ప్రెసిడెంట్ విష్ణు సేవా సంఘ్, విశ్వనాథ్ కన్వెన్షన్ అధినేత కాశీ విశ్వనాథ్ , లయన్స్ రోటరీ వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పలువురు పాల్గొని సంస్థ సేవలను ప్రశంసించారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి... కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్








**పార్వతీపురం పెన్ పవర్ జూలై 07**

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఉదయం చేరుకొని పురోహితుల మంత్రోచ్చారణతో ఆశీర్వచనాలు తీసుకొని మన్యం నూతన జిల్లా కలెక్టర్ గా భాధ్యతలను ఆదివారం స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాకు రెండో కలెక్టర్ గా భాద్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉత్తరాంధ్రలో మన్యం జిల్లా బాగా వెనుకబడిన ప్రాంతమన్నారు. జిల్లా పరిధిలో రెండు ఐ టి డి ఎ ప్రాజెక్ట్ లు ఉన్నాయని గతంలో శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో పనిచేసినందున పూర్తి అవగాహణ ఉందని తెలిపారు. జిల్లాలో గిరిజన సంక్షేమాభివృద్ధికి, విద్యా, వైద్య రంగాల బలోపేతం, మాలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించనున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి పాలనపై త్వరగా పట్టుసాధిస్తానని స్పష్టం చేశారు. మన్యం జిల్లాలో అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా సత్వరం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. జిల్లాను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పథంలో నడిపిస్తానన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత చేరువగా ఉండి సేవలు అందించాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తామని వెల్లడించారు.అలాగే జిల్లా అభివృద్ధిలో అధికారులు, స్వచ్ఛంద సంస్థలు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలుసుకొని దుస్సాలువతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఎస్. శోభిక, ఐటిడిఏ పధక సంచాలకులు సి. విష్ణు చరణ్, పార్వతీపురం ఆర్డీఓ కె.హేమ లత,జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవ నాయుడు. కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను


**పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు**



**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 7**

అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజు ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా తన స్వగ్రామమైన జి.మాడుగుల మండలం కిల్లం కోట గ్రామానికి ఆదివారం రావటం జరిగింది. గ్రామంలో అతనికి సాదర స్వాగతం లభించింది. కిల్లంకోటలో ఆయన పెన్ పవర్ తో మాట్లాడుతూ నాకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఋణపడి ఉంటానని, నాకు ఓటు వేసి గెలిపించిన నా నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకోవటానికి ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని విశ్వేశ్వర రాజు అన్నారు. గిరిజన సమస్యల కోసం పోరాటం చేస్తామని, జీవో నెంబర్ 3 అమలు చేయాలని డిమాండ్ చేశారు. 1/70 యాక్ట్ సక్రమంగా అమలు జరగాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ కార్యదర్శి సురేష్ కుమార్, జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 7**

శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాలతో..

# నేలకొరిగిన భారీ వృక్షాన్ని తొలగించిన దమ్ము శ్రీను, స్థానికులు





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 7**

భారీ వృక్షం నేలకొరిగింది, తప్పిన భారీ ప్రమాదం, తక్షణమే పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు ఆదేశాలు జారీ చేయడంతో జీవీఎంసీ పారిశుధ్య కార్మికుడు దమ్ము శ్రీను, స్థానికులు తొలగించారు. జీవీఎంసీ 92వ వార్డు రజక కోలనీలో ఎన్నో సంవత్సరాలగా ఉన్న భారీ వృక్షం నేలకొరిగి, రోడ్డుపై పడిపోయాయి. నివాస గృహల ప్రజలు, పాదచారులు వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. ట్రాఫిక్ జామ్ అయి రాకపోకలకు అంతరాయము ఏర్పడింది. విద్యుత్ శాఖ తక్షణమే కరెంటు ఆపేసారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గణబాబు దృషికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించి జీవీఎంసీ అధికారులకు నివారణ చర్యలు చేపట్టాలని జోన్ 8 మెడికల్ అధికారి కృష్ణంరాజు, వెంకటరమణ, ఔట్ సోర్సింగ్ సూపర్వైజర్ దమ్ము శ్రీనివాసరావుకి నివారణచర్యలు చేపట్టాలని సూచనలతో దమ్ము శ్రీనివాసరావు స్థానికులు సహాయంతో రోడ్డుపై చెట్టు కొమ్మలు తొలగించి, రాకపోకలకు అంతరాయము లేకుండా నేనున్నానని మరోసారి నిరూపించారు. శాసనసభ్యులు గణబాబు జీవీఎంసీ సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలియచేసారు.

# అంగన్వాడీల కోర్కెల దినోత్సవం జయప్రదం చేయండి

**అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు రాములమ్మ, పెంటమ్మ**



**చింతపల్లి పెన్ పవర్ జులై 7**

ఈనెల 10న దేశవ్యాప్తంగా నిర్వహించబోయే అంగన్వాడీల కోర్కెల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని చింతపల్లి ప్రాజెక్టు అంగన్వాడిల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాములమ్మ, పెంటమ్మ అన్నారు. శనివారం చింతపల్లిలో సమావేశమైన ప్రాజెక్ట్ కమిటీ నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలకు పని భారం పెరుగుతుంది తప్ప జీతాలు పెరుగుదల లేదన్నారు, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు, స్కీం వర్కర్లు అనే పేరుతో ప్రభుత్వ ఉద్యోగుల వలె సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదని, పిల్లలు చదువులకు ప్రభుత్వం నుండి ఏ రకమైన సహకారం తమకు వర్తింప చేయడం లేదనీ, వస్తున్న జీతంతో పిల్లల చదువు భారంగా మారుతుందన్నారు, గ్రూప్ ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, డ్యూటీలో ఉండగా ఏ కారణం చేత నైనా మరణిస్తే కుటుంబానికి ఉద్యోగం, ఉద్యోగ విరమణ అనంతరం జీతంలో సగం పెన్షన్ తదితర సమస్యల పైన అంగన్వాడీలు స్వచ్ఛందంగా పాల్గొని ఈ నెల 10న జరగబోవు అంగన్వాడీల కోర్కెల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అక్కమ్మ, నాగులమ్మ, భవాని, రాశి, సత్య, అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్స పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డా.వై.శివనాగేంద్రరెడ్డి**

**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 07**

మానవులకు అత్యవసర సమయాల్లో తక్షణమే అందించాల్సిన ప్రథమ చికిత్స పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డా.వై.శివనాగేంద్రరెడ్డి శిక్షకులకు పిలుపు నిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యం లో సీనియర్ ప్రొఫెషనల్ ప్రథమ చికిత్సపై శిక్షణ కార్యక్రమం ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి చైర్మన్ హాజరై మాట్లాడుతూ ప్రథమ చికిత్స చేసే వారికి ఉండవలసిన లక్షణాలు, మానవ శరీరంలో ముఖ్య అవయవాలు, ప్రథమ చికిత్స సూత్రం డిఆర్ ఏబీసీ వివరణ, సీపీఆర్ ప్రక్రియ, నీటిలో మునిగిన వారికి ప్రథమ చికిత్స, గుండెపో టు,వడదెబ్బ, మధుమేహం, జ్వరం, కలరా, డయేరియా, మూర్ఛ, విష ప్రయోగం, గాయాలు కట్లు కట్టుట, రక్త స్రావం, పొలబారటం, కాలిన గాయాలు, కరెంట్ షాక్ కొట్టినపుడు, కుక్క,కోతి వంటి జంతువుల కాట్లు, పాము, తేలు కాటు సమయంలో విషం విరుగుట కోసం అందించా ల్సిన తక్షణ ప్రథమ చికిత్స, అధిక,అల్ప రక్తపో టు మొదలగు సమస్యలకు ప్రథమ చికిత్స, ప్రమాద సమయంలో క్షతగాత్రులను తరలించే పద్దతి, ప్రకృతి వైపరీత్యాల



సమయంలో ప్రథమ చికిత్సా పద్దతులను కళ్ళకు కట్టినట్లు చూపించి వివరించడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లా నలు మూలల నుంచి 30 మంది ప్రథమ చికిత్స శిక్షణలో పాల్గొన్నారని, ప్రతీ ఒక్కరూ ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు.ఈ సందర్భంగా శిక్షకులు మహ్మద్ రహ్మతుల్లాను ఆయన అభి నందించారు. అనంతరం శిక్షణలో ఉత్తీర్ణులైన వారికి చైర్మన్ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి పి.రవికుమార్, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపట్నం ఉన్నత పాఠశాల..

## పూర్వ విద్యార్థిని విద్యార్థుల సర్వసభ్య సమావేశం






**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 7**

స్థానిక ఉన్నత పాఠశాల గోపాలపట్నం స్కూల్ ఏర్పడినప్పుడు 1963 నుండి 2024 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థిని, విద్యార్థులు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని బ్యాచ్ లు సభ్యులతో, స్కూల్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అతి తొందరలోనే కమిటీని రిజిస్ట్రేషన్ చేయించి, బ్యాంక్ అకౌంట్ తెరిచి, పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయంతో స్కూల్లో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి మరియు విద్యార్థులు, విద్యార్థినీలకు ఆర్థికంగా సహాయం అందించడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ గా మజ్జూరి శ్రీనివాసరావు, సెక్రెటరీగా వై ఎన్ ప్రసాద్ బాబు, కోశాధికారిగా సదరం శ్రీనాథ్, జాయింట్ కోశాధికారిగా కోనేటి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్లగా మహమ్మద్ కాలీల్ ఉర్ రహిమాన్, గోల్కొండ శ్రీనివాసరావు, మేడిది రాజశేఖర్, జాయింట్ సెక్రెటరీలుగా కోయిలాడ వెంకట జగన్, శ్రీకుమార్, అల్లం రమేష్, న్యాయ సలహాదారునిగా టి.సుగుణ, ఎక్యూటివ్ మెంబెర్లుగా ఎం.రాజు, పొలిమేర ప్రసాద్, డి.రవి, వి.నరసింగరావు, ఎస్.గౌరీ, పి.బి.సుబ్రహ్మణ్యం ఎన్నుకోబడ్డారు.

# అత్యంత వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, జులై 7**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం సింహాచలం, ఆది వారం ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామి వారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పా ర్చన, జరిపించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసమూర్తి తెలియజేశారు. ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా జరిపారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధస్వర మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి స్వర్ణపుష్పార్చన సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# మానవ హక్కుల పరిరక్షణ సదస్సు



**అరకులోయ పెన్ పవర్ 7**

హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్యాం ప్రసాద్, హెచ్ ఆర్ సి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు పద్మాపురం గ్రామంలో ఉషోదయ రిసార్ట్స్ నందు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో మానవ హక్కుల పరిరక్షణ ఉల్లంఘనతో బాధితులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయడానికి జూలై 1999 న ఆవిర్భవించబడిన మానవ హక్కుల కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ రజతోత్సవాన్ని జూలై 14,2024 తేదీ నాడు హోటల్ మేఘాలయ విశాఖపట్నంలో నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి ఎం శ్యామ్ ప్రసాద్ తెలిపారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్ పాల్గొంటారని, దామోదరం సంజీవయ్య జాతీయ విశ్వవిద్యాలయం ప్రథమ వైస్ ఛాన్స్ లర్ ప్రో. వై నారాయణ ఆధ్వర్యంలో సదస్సు జరుగుతుందని తెలియజేశారు విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి సత్యనారాయణ, మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు పి జగన్ మోహన్ రావు, డాక్టర్ అంబేద్కర్ లా కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ , సీతామాణిక్యం విశ్రాంత పోలీసులు అధికారులు న్యాయవాదులు వివిధ ప్రాంతాల నుండి హ్యూమన్ రైట్స్ డిపెండెర్స్ పాల్గొంటారని రాష్ట్ర అధ్యక్షులు పి జగన్ మోహన్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ డిపెండెర్స్ పైడి రాజు రెడ్డి,సాగర్,స్వామి, రాజేష్,ద్రౌపతి ఎల్బి కళావతి, శెట్టి దీనరాణి,సౌజన్య, లక్ష్మి,కె నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేద్దాం

## బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో ప్రముఖుల పిలుపు

**విశాఖ సిటి,పెన్ పవర్ ,జూలై 07**

సమాజంలో బ్రాహ్మణుల మనుగడకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని వివిధ వర్గాలకు చెందిన బ్రాహ్మణ ప్రముఖులు పిలుపునిచ్చారు. వైజాగ్ బ్రాహ్మిన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యవం లో ఆదివారం విశాఖపట్నం లో జరిగిన ఆత్మీయ కలయికలో ఉన్నత హోదాల్లో ఉన్న బ్రాహ్మణ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేక అతిధిగా పాల్గొన్న యువ రాజకీయ వేత్త ద్రోణంరాజు శ్రీవాత్సవ్ మాట్లాడుతూ సమాజం లోని అందరూ బాగుండాలి అని కోరుకునే వారిలో మొట్టమొదట వారు బ్రాహ్మణులేనన్నారు. అలాంటి బ్రాహ్మణులూ నేడు దుర్భర స్థితి లో ఉన్నారని, వారిలో మనో ధైర్యం నింపవలసిన భాధ్యత అందరిపై ఉందన్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా, వ్యాపార రంగాల్లో బ్రాహ్మణుల ఎదుగుదలకు అవరోధం కల్గించే శక్తులు ఎన్నో ఉన్నాయని, వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయి కార్యాచరణకు శ్రీకారం చుట్టాలన్నారు. ప్రముఖ న్యాయవాది, కె,వి నరసింహ మూర్తి మాట్లాడుతూ బ్రాహ్మణుల సమస్యలు తెలియచేసుకు నేందుకు , వివిధ సంఘాల సమావేశాలు నిర్వ హించేందుకు తగిన ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ భవన్ కు కొంత స్థలాన్ని కేటాయించిందని, దానికి కంచె కూడా వేశా మన్నారు. అయితే ప్రభుత్వ విభాగం చేసిన తప్పిదం వల్ల ఆ స్థలం సందిగ్ధం లో ఉంద న్నారు. బ్రాహ్మణ సంఘాల పేరిట ఇవ్వవలసిన ఆ స్థలాన్ని బ్రాహ్మణ కార్పొరేషన్ – దేవాదాయ శాఖా సంయుక్త పేరిట ఇవ్వడం తో దానికి క్లియరెన్స్ లో జాప్యం జరిగిందన్నారు. అయితే త్వరలోనే తాత్కాలికంగా బ్రాహ్మణ ప్రతినిధుల సమన్వయము కోసం ఒక కార్యాలయం ఏర్పా టు చేయడం జరుగుతుందన్నారు. ఏ పీ బ్రాహ్మ ణ ఐక్య వేదిక కన్వీనర్ శాయిరామ్ సివిఎస్ (డి ఎన్ ఎస్) మాట్లాడుతూ సమాజంలోని అన్ని శాఖలు, ప్రొఫెషనల్ ప్రతినిధులతో సమన్వయ ము చేస్తూ కార్యాచరణ నిర్వహిస్తున్నామన్నా రు. త్వరలోనే బ్రాహ్మణ హెల్ప్




లైన్ ఏర్పాటు చేసి, తద్వారా బ్రాహ్మణ ప్రతినిధులు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపే విధంగా అందరి తోనూ సమన్వయము చేస్తున్నామన్నా రు. సమాజానికి బ్రాహ్మణ సామాజిక వర్గం చేస్తున్న సేవ, కార్యక్రమాలను ప్రజలందరికి తెలిసే విధంగా మీడియా ప్రసార మాధ్యమాల ప్రతిని ధులనూ కూడా భాగస్వాముల్ని చేస్తున్నామ న్నారు. ప్రముఖ వైద్యులు, రంగరాయ మెడికల్ కళాశాల విభాగాధిపతి డా. విజయ్ శేఖర్ మాట్లాడుతూ రిజర్వేషన్ లు ఉన్నప్పుడికి నేటి తరం యువత ఎంబిబిఎస్ లో సీట్లు పొందగలు గుతున్నారు, అయితే పిజి స్పెషలైజేషన్ లో మాత్రం సీట్లు రావడం లేదన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ప్రత్యేక పేయింగ్ గెస్ట్ లేక హాస్టల్ వసతి ఏర్పాటు చేసుకోవడం ఎంతో అవసరం అన్నారు. వైద్య పరమైన సలహాలు, సేవలు అందించేందుకు వైద్య గాయత్రీ పేరిట ఒక టీమ్ కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. బ్రాహ్మణ సమాజం కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు. వైజాగ్ బ్రాహ్మిన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కావూరి చరణ్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా తమ



సంస్థ తరపున బ్రాహ్మణ సమాజానికి చేయూత అందిస్తున్నామన్నారు. తమ సంస్థ లో ఎటువంటి సభ్యత్వ రుసుము లేదని, నిరంతరం సమాజానికి సేవ చేసేందుకు తమ బృందం సిద్ధంగా ఉందన్నారు. తమ సంస్థ గౌరవ అధ్యక్షులు టిఎస్ఆర్ ప్రసాద్ సూచనల మేరకు నేటి వరకూ వందలాది మంది విద్యార్థు లకు మెరిట్ పురస్కారాలు, నోట్ పుస్తకాల పంపిణీ, వైద్య సదుపాయం, ప్రముఖులకు సముచిత సత్కారాలు, నిర్వహించామన్నారు. వికెబి ఏపీ ఎస్ ఎస్ ఎస్ అధ్యక్షులు నెమ్మలూరి శివగణేష్ మాట్లాడుతూ అర్చక పురోహిత సంఘం నుంచి బ్రాహ్మణ సమాజానికి సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు. గత కొంత కాలంగా బ్రాహ్మణుల్లో చిరు వ్యాపారులకు ప్రోత్సాహకంగా బ్రాహ్మణ బజార్, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు దివాకర్, హనుమంతరావు, మహంతి, కె.జి.హెచ్ డెప్యూటీ సూపరెంటెండెంట్ డా. వాణి, ఎయు విశ్రాంత అధ్యాపకులు డా. రవి, న్యాయవా దులు చరణ్, సుబ్రహ్మణ్యం, శంకర్ నీలు, రామభద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

# అపన్న హస్తం అందించడానికి పేదవారికి అన్ని విధాల అండగా ఉంటాం: జాగరపు



**గాజువాక: పెన్ పవర్, జూలై 07**

ఆపదలో ఉన్నవారికి సహాయం చెయ్యడం మన పూర్వజన్మల అదృష్టం గా భావించి దేవుడు మనకి ఇచ్చిన వాటిలోనే కొంతమేర పేదవారికి సహాయం చేసి మానవత్వం చాటాలని జాగారపు కోరారు. గాజువాక అగనంపూడి పినమడక గ్రామం చెందిన రజక కుటుంబానికి చెందిన తాడి శ్రీను ఆటో డ్రైవర్ గా జీవన ఉపాధి సాగిస్తున్నారు. గత 4 సంవత్సరాల నుంచి నోటిక్యాన్సర్ తో బాధపడుతున్నాడు.వాళ్లకి ఇద్దరు ఆడపిల్లలు ఒక అబ్బాయి. వారు



కుటుంబపోషణకు, ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నారన్న విషయం గాజువాక రజక కమ్యూనిటీ సభ్యులు కొంతమంది తెలుసుకొని వారికి ధన రూపేనా, వస్తురూపేనా సాయం చేయాలని సహుద్దేశంతో కొంతమంది సోదరులు కలిసి సుమారు 50,000/- ఆర్థిక సాయం జనసేన పార్టీ నాయకులు కర్ణం కనకారావు, మహిళ నాయకురాలు ఈగల పార్టీ యువ శ్రీ, జాగరపు శ్రీను, వారణాసి సన్నీ, తోక రాము చేతుల మీదుగా అందించడం తో పాటు నాలుగు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు కూడా అందించడం జరిగింది. మీ కుటుంబానికి ఏ చిన్న కష్టం వచ్చినా మీకు మేము అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వారణాసి సోమి నాయుడు, గర్భాన రాజు, జాగరపు గోవింద్, రమేష్, వాల్తేరు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారం అందించాలి...

## మణ్యం కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ -వార్డెన్ కు షోకాజ్ నోటీస్



**పార్వతీపురం పెన్ పవర్ జూలై 7**

వసతి గృహాల్లో చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆదివారం;స్థానిక సాయి నగర్ కాలనీ లోని ఏకలవ్య మోడల్ రిసెడెన్స్ స్కూల్, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో; ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గా విధుల్లో చేరిన రోజే ఆశ్రమ పాఠశాల నిర్వహణపై దృష్టి సారించారు. విద్యార్థులకు వండిన వంటకాలను రుచి చూశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందుతున్నది లేనిది ఆరా తీశారు. వంటకాలలో రాజీ పడకుండా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాల్సిందేనని అన్నారు. వసతి గృహాల బయట అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను పరిశీలించి అందుగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అవసరమైన డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల స్టడీ హవర్ ల నిర్వహణను, తరగతుల; బోధన విషయాలను ప్రధానోపాధ్యాయులను అడిగారు. విద్యార్థుల పడకకు దుప్పట్లు ఉన్నవి లేనివి పరిశీలించారు. విద్యార్థుల ఆహార పదార్థాలు తినే ముందు; చేతులను శుభ్రంగా కడుక్కొనే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు. రన్నింగ్ వాటర్ తాగునీటి సౌకర్యాలను; నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ నిరంతర సాధనతో విద్య ను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని వారిలో ఉత్తేజాన్ని నింపారు. విద్య తోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని పేర్కొన్నారు.

**ఆశ్రమ పాఠశాల వార్డెన్ కు షోకాజ్ నోటీస్**

వసతు గృహాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన సమయంలో డిప్యూటీ వార్డెన్ చిరంజీవి నాయక్ వసతి గృహంలో లేకపోవడం గమనించి తక్షణమే షోకాజ్ నోటీసును జారీ చేయాలని; గిరిజన సంక్షేమ అధికారి మేలినాటి రుక్మందరావును ఆదేశించారు. వసతి గృహాల్లో అందరూ సమయపాలన పాటించాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యం చూపిన కఠిన చర్యలు తప్పుపని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రిసెడెన్స్ స్కూల్; ప్రిన్సిపాల్ బి వి ప్రసాద్ పట్నాయక్ , ప్రధానోపాధ్యాయులు చిన్న మోహన్ రాయుడు, ఆయాలు, వసతి గృహాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి వైద్యులతో దగ్గరుండి మాట్లాడి ప్రథమ చికిత్స చేయించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి







**విశాఖ సిటీ పెన్ పవర్ జులై 07**

రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలు అయిన తండ్రి కుమారుడులను స్వయముగా తన వాహనం లో ఎన్.ఆర్.ఐ ఆసుపత్రికి తీసుకు వెళ్ళి ప్రథమ చికిత్స చేయించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి, ఐ.పి.ఎస్. ఆదివారం ఉదయం సంపత్ వినాయక ఆలయం దగ్గరలో కారు,ద్విచక్ర వాహనం ఢీకొన్న రోడ్డు ప్రమాదం నందు తండ్రి కుమారుడుకు స్వల్ప గాయాలు అయినవి.అటుగా వెళ్తున్న సి.పి గాయాలతో ఇబ్బంది పడుతున్న సదరు తండ్రి కుమారుడు ను గమనించి, తక్షణం స్పందించి తన వాహనం ఆపి, స్వయముగా సి.పి.వారి ని చికిత్స నిమి త్తం తన వాహనంలో ఎన్.ఆర్.ఐ ఆసుపత్రికి తీసుకువెళ్ళి, ఆసుపత్రి వైద్యులతో దగ్గరుండి మాట్లాడి ప్రథమ చికిత్స చేయించడం జరిగినది. సి.పి తమ పట్ల చూపిన ప్రత్యేక చొరవను సదరు తండ్రి కుమారుడులు తమ కృతజ్ఞతలు తెలియ జేశారు.

### జగన్నాథం రథయాత్రలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



**గాజువాక పెన్ పవర్, జూలై 07**

పూరి జగన్నాథ్ స్వామి రథయాత్ర కార్యక్రమాన్ని మహా విశాఖ నగరపాలక సంస్థ76 వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో నీలిచక్ర కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రథయాత్ర కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది జగన్నాథ స్వామి రథయాత్ర కార్యక్రమాన్ని కాలనీవాసులు ఘనంగా నిర్వహిస్తారని, వారితోపాటు ఈ పూజా కార్యక్రమాలకు నన్ను ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం రథయాత్ర కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు పూజా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎండాడ లా కాలేజీ రోడ్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమావేశం డాక్టర్ వై.వీ.సుబ్బారెడ్డి





**విశాఖ సిటీ పెన్ పవర్ జులై 07**

ఎండాడ లా కాలేజీ రోడ్లో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి విశాఖ పట్నం జిల్లా జడ్పీటీసీలు, ఎం.పీ.పీ.లతో ఎం.పీ డాక్టర్ వైవీ సుబ్బారెడ్డి సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలపై ద్వేష పూరితంగా వ్యవ హరిస్తున్న కూటమి ప్రభుత్వ చర్యలను ధైర్యంగా ఎదుర్కొ ని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, పార్టీ మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని నాయ కులకు ధైర్యం చెప్పారు. అలానే గత ఎన్నికలపై జడ్పీటీసీ, ఎం.పీ.పీ ల నుండి వారి అభిప్రాయా లు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే మత్సలిం గం ,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ , డిప్యూ టీ రీజియన్ కోఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి ,జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డెడ ప్రసాద్ , భాగ్యలక్ష్మి జిల్లా పరిషత్ చైర్మన్ జల్లపలి సుభద్ర ,ఎమ్మె ల్సీలు కుంభ రవిబాబు, వరద కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు , కంబాల జోగులు, పెట్ల ఉమా గణేష్, అన్నంరెడ్డి అద్దీప్ రాజ్, చింతలపూడి వెంకటరామయ్య, సమన్వయ కర్తలు మీసాల భరత , అనురాధ , జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ గిరిబాబు, సత్యవతి , పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రవి రెడ్డి , జడ్.పీ.టీ.సీ. లు, ఎం.పీ.పీ.లు పాల్గొన్నారు.

### గిరిజన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి..డిప్యూటీ తహసీల్దార్

**కొయ్యూరు, జూలై 07 పెన్ పవర్**

గిరిజన విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని కొయ్యూరు మండల డిప్యూటీ తహసీల్దార్ దుమంతి వీర వెంకట సత్యనారాయణ ఆకాంక్షించారు. ఆదివారం ఆయన చింతవానిపాలెం గ్రామంలో పర్యటించారు. ఆ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు సూచించారు. కేవలం చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. "అడవి బిడ్డలకు విద్యాదానం" పేరుతో మారుమూల గ్రామాల్లోని నిరుపేద గిరిజన విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. పలువురు విద్యార్థులకు పరీక్షల ఫీజులు చెల్లించేందుకు ఆర్థిక సాయం అందించడం, స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. కొందరు విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మారుమూల గ్రామాల్లో పర్యటించి, బడి పిల్లలకు అవసరమైన స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం చింతవానిపాలెం గ్రామంలో 1వ తరగతి నుంచి 5వ తరగతి చదువుతున్న 22 మంది విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మల్లిఖార్జున్, స్థానిక పెద్దలు గాంధీ, చిన్నారావు, రమణ, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు - శ్రీ జగన్నాథ రథయాత్ర

## పూరీ శ్రీ జగన్నాథ స్వామి ఆలయ చరిత్ర.

## పూరీ శ్రీ జగన్నాథ ఆలయ చరిత్ర ఏమిటి..?

## పూరీ పట్టణాన్ని పూర్వం ఏమని పిలిచేవారు..?





**విశాఖ సిటీ పెన్ పవర్ జులై 07**

మన భారతదేశంలో పురాణకాలం నుండీ ప్రసిద్ధి చెందిన పట్టణాలలో పూరీ ఒకటి. ఈ పట్టణం ఒరిస్సా రాష్ట్ర రాజధాని అయిన భువనేశ్వర్ కి 60 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ పట్టణాన్ని పూర్వం పురుషోత్తమ క్షేత్రమని, శ్రీ క్షేత్రం అని కూడా పిలిచేవారు. ఈ పట్టణంలో విష్ణువు జగన్నాథుని పేరిట కొలువై పూజలందుకుంటు న్నాడు. ఈ ఆలయం వైష్ణవ దివ్యదేశాల్లో ప్రముఖమైనది మరియూ హిందువులు అతి పవిత్రంగా భావించే " చార్ ధాం పుణ్యక్షేత్రాలలో ఒకటి.ఈ ఆలయాన్ని 1078 లో కళింగ పరిపాలకుడైన అనంతవర్మ చోడగంగాదేవ ప్రారంభించగా ఆయన మనవడైన రాజా అనంగ భీమదేవ్ పాలనలో పూర్తయింది. అంతకు ముందు అక్కడున్న ఆలయాన్ని ఇంద్రద్యుమ్న మహారాజు కట్టించాడని అంటారు. దీని వెనకో కథ ఉంది.జగన్నాథుడిని పూజించిన విశ్వావసుడు ఈ జగన్నాథుడు గిరిజనుల దేవుడనీ, నీలమాధవుడనే పేరుతో పూజలందుకున్నాడనీ స్థలపురాణం. అడవిలోని ఓ రహస్య ప్రదేశంలో ఉన్న ఈ జగన్నాథుణ్ని గిరిజనుల రాజైన విశ్వావసుడు పూజించేవాడ ట. విషయం తెలుసుకున్న ఇంద్రద్యుమ్న మహారాజు, ఆ రహస్యాన్ని కనిపెట్టడానికి విద్యాపతి అనే బ్రాహ్మణ యువకుణ్ని అడవికి పంపుతాడు. విశ్వావసుడి కూతురైన లలితను విద్యాపతి ప్రేమించి పెళ్ళాడతాడు. ఈ జగన్నా థ విగ్రహాన్ని చూపించమని పదేపదే ప్రాధేయప డుతున్న అల్లుడి విన్నపాన్ని కాదనలేని ఆ సవర రాజు, అతని కళ్లకు గంతలు కట్టి గుడి దగ్గరికి తీసుకువెళతాడు. విద్యాపతి ఆ దారి తెలుసుకునేందుకు తెలివిగా తాను వెళ్ళే ఆ దారి పొడుగునా ఆవాలు జారవిడుస్తాడు. కొన్నాళ్లకు అవి మొలకెత్తి దారి స్పష్టంగా తెలుస్తుంది. దీంతో వెంటనే అతను ఇంద్రద్యుమ్న మహారాజుకు కబురు పెడతాడు.

కలలో కనిపించిన జగన్నాథుడు రాజు అడవికి చేరుకునే లోగా అక్కడ ఆ విగ్రహాలు మాయమ వుతాయి. దీంతో ఇంద్రద్యుమ్నుడు నిరాశతో నిరాహారదీక్ష మొదలుపెట్టి, అశ్వమేథయాగం చేస్తాడు. నీలాచలం మీద ఓ ఆలయాన్ని నిర్మించి నరసింహస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తాడు. ఒకనాడు ఆయన అక్కడే నిద్రిస్తుండగా, జగన్నాథుడు కలలో కనిపించి సముద్రతీరంలో చాంకీనది ముఖద్వారానికి వేప కొయ్యలు కొట్టుకొస్తాయనీ వాటితో విగ్రహాలు చేయించమనీ ఆదేశిస్తాడు. కొయ్యలైతే కొట్టుకొచ్చాయి కానీ, విగ్రహ నిర్మాణానికి ఎవరూ ముందుకు రాలేదు.ఏం చేయాలా అని రాజు ఆలోచిస్తున్న సమయంలో దేవశిల్పి విశ్వకర్మ వికలాంగుడి రూపంలో వస్తాడు.

తానొక్కడినే రహస్యంగా ఓ గదిలో విగ్రహాలకు రూపకల్పన చేస్తాననీ, ఆ సమయంలో పచ్చి మంచినీళ్లు కూడా ముట్టుకోననీ, ఆ 21 రోజులూ అటువైపు ఎవరూ రాకూడదనీ, తన పనికి ఆటంకం కలగకూడదనీ షరతు విధిస్తాడు. రాజు అంగీకరిస్తాడు, రోజులు గడుస్తున్నా గదిలోంచి ఎలాంటి శబ్దమూ రాదు, దీంతో రాణి గుండిచాదేవి తొందర పెట్టడంతో గడువు పూర్తికాకుండానే రాజు తలుపులు తెరిపిస్తాడు.పూరీ విగ్రహాలకు కనిపించని అభయహస్తం, వరదహస్తం.శిల్పి కనిపించడు, చేతులూ కాళ్లూ లేని, సగం చెక్కిన విగ్రహాలు మాత్రం దర్శనమిస్తాయి. పశ్చాత్తాపంతో రాజు బ్రహ్మదేవుడిని ప్రార్థిస్తాడు. చతుర్ముఖుడు ప్రత్యక్షమై ఇకమీదట అదేరూపంలో విగ్రహాలు పూజలందుకుంటాయని ఆనతిస్తాడు. తానే స్వయంగా వాటికి ప్రాణప్రతిష్ఠ చేస్తాడు. అందుకే పూరీ ఆలయంలోని విగ్రహాలకు అభయహస్తం, వరదహస్తం కనిపించవు. చతుర్దశ భువనాలనూ వీక్షించడానికా అన్నట్టు ఇంతింత కళ్లు మాత్రం ఉంటాయి.దేశంలో ఎక్కడ లేనివిధంగా పూజలందుకుంటున్న ఇక్కడి ఈ దారు దేవత మూర్తులను 8-12 లేదా 19 సంవత్సరాలకి ఒకసారి మార్చి నూతన దేవతా మూర్తులను ప్రతిష్ఠించుతూ ఉంటారు. దీనిని నవ కళేబర ఉత్సవంగా నిర్వహిస్తారు , ఈ ఆలయ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలన్నిం టికల్లా ముఖ్యమైనది జగన్నాథ రథయాత్ర." జగన్నాథ రథ యాత్ర " గా పిలవబడే ఈ రథయాత్రలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటారు..12 రోజుల పాటు జరిగే ఉత్సవం సాధారణంగా ఏ హిందూ ఆలయంలోనైనా సరే, ఊరేగింపు నిమిత్తం మూలవిరాట్టును కదిలించరు. అందుకు ఉత్సవ విగ్రహాలుంటా యి. అలాగే ఊరేగింపు సేవలో ఏటా ఒకే రథాన్ని వినియోగించడం అన్ని చోట్లా చూసేదే. ఈ సంప్రదాయాలన్నింటికీ మినహాయింపు ఒడిశాలోని ఈ పూరీ జగన్నాథ స్వామి ఆలయం. బలభద్ర, సుభద్రలతో సహా ఈ ఆలయంలో కొలువైన జగన్నాథుడిని ఏడాదికొకసారి గుడిలోంచి బయటికి తీసుకువచ్చి భక్తులకు కనువిందు చేస్తారు. ఊరేగించేందుకు ఏటా కొత్తరథాలను నిర్మిస్తారు. అందుకే ఈ జగన్నాథ రథయాత్రను అత్యంత అపురూపంగా భావిస్తారు భక్తులు.

ఈ ఉత్సవం ప్రతి సంవత్సరం ఆషాడ శుద్ధ విధియ రోజున ప్రారంభమై 3 కిలోమీటర్ల దూరంలోని గుండిచా ఆలయం వరకు సాగుతుంది. ఆ తరువాత సుభద్ర , బలబద్ర సమేత జగన్నాథుని ఉత్సవ మూర్తులు బహుదా యాత్ర పేరిట తిరిగి పూరీ ఆలయానికి చేరటంతో ముగుస్తుంది. ఇది 12 రోజులు పాటు జరిగే ఉత్సవం .ఈ యాత్రకి



రెండు నెలలముందు నించే దీనికి సంబంధించిన ఏర్పాట్లు మొదలవుతాయి.రథం ఇలా ఉంటుందివైశాఖ బహుళ విదియనాడు రథనిర్మాణానికి కావలసిన ఏర్పాట్లు చేయమని ఆదేశిస్తాడు పూరీ రాజు. అందుకు అవసరమైన వృక్షాలను 1072 ముక్కలుగా ఖండించి పూరీకి తరలిస్తారు. ప్రధాన పూజారి, తొమ్మిది మంది ముఖ్య శిల్పులు, వారి సహాయకులు మరో 125 మంది కలిసి అక్షయ తృతీయనాడు రథ నిర్మాణం మొదలుపెడతారు. 1072 వృక్ష భాగాలనూ నిర్మాణానికి అనువుగా 2188 ముక్కలుగా ఖండిస్తారు. వాటిలో 832 ముక్కల్ని జగన్నాథుడి రథం తయారీకీ, 763 కాండాలను బలరాముడి రథనిర్మాణానికీ, 593 భాగాలను సుభద్రాదేవి రథానికీ వినియోగిస్తారు.ఆషాఢ శుద్ధ పాడ్యమినాటికి రథనిర్మాణాలు పూర్తయి యాత్రకు సిద్ధమవుతాయి. ఇందులో జగన్నాథుడి రథాన్ని నందిఘోష అంటారు. 45 అడుగుల ఎత్తున ఈ రథం పదహారు చక్రాలతో మిగతా రెండిటికన్నా పెద్దదిగా ఉంటుంది. ఎర్రటిచారలున్న పసుపువస్త్రంతో 'నందిఘోష 'ను అలంకరిస్తారు. బలభద్రుడి రథాన్ని తాళధ్వజం అంటారు. దీని ఎత్తు 44 అడుగు లు. పద్నాలుగు చక్రాలుంటాయి. ఎర్రటి చారలు న్న నీలివస్త్రంతో ఈ రథాన్ని కప్పుతారు. సుభద్రాదేవి రథం " పద్మధ్వజం " . దీని ఎత్తు 43 అడుగులు. పన్నెండు చక్రాలుంటాయి. ఎర్రటి చారలున్న నలుపు వస్త్రంతో పద్మధ్వజాన్ని అలంకరిస్తారు. ప్రతిరథానికీ 250 అడుగుల పొడవూ ఎనిమిది అంగుళాల మందం ఉండే తాళ్లను కడతారు. ఆలయ తూర్పుభాగంలో ఉండే సింహద్వారానికి ఎదురుగా ఉత్తరముఖంగా ఈ మూడు రథాలనీ నిలబెడతారు.అంతా ఒక పద్ధతి ప్రకారం.

రథయాత్ర మొదటి రోజున మేళతాళాలతో గర్భగుడిలోకి వెళ్ళే పండాలు అని పిలవబడే ఇక్కడి పూజరులు ఉదయకాల పూజాదికాలు నిర్వహిస్తారు. శుభముహూర్తం ఆసన్నమ వగానే ' మనిమా (జగన్నాథా) ' అని పెద్దపెట్టున అరుస్తూ రత్నపీఠం మీద నుంచి విగ్రహాలను కదిలిస్తారు. ఆలయ ప్రాంగణంలోని ఆనంద బజారు, అరుణస్తంభం మీదుగా వాటిని పూరేగిస్తూ బయటికి తీసుకువస్తారు. ఈ క్రమంలో ముందుగా దాదాపు ఐదున్నర అడుగుల ఎత్తుండే బలరాముడి విగ్రహాన్ని తీసుకువస్తారు. బలభద్రుడ్ని చూడగానే " జై బలరామా, జైజై బలదేవా

" అంటూ భక్తులు చేసే జయజయధ్వానాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోతుంది. బలరాముడి విగ్రహాన్ని ఆయన రథమైన తాళధ్వజంపై ప్రతిష్ఠింపజేస్తారు. అనంతరం ఆ స్వామి విగ్రహానికి అలంకరించిన తలపాగా ఇతర అలంకరణలను తీసి భక్తులకు పంచిపెడతారు. వాటి కోసం భక్తులు ఎగబడతారు. అనంతరం ఇదే పద్ధతిలో సుభద్రాదేవి విగ్రహాన్ని కూడా బయటికి తీసుకువచ్చి పద్మధ్వజం అనే రథం మీద ప్రతిష్ఠిస్తారు.జగన్నాథుడి దర్శనం కోసం భక్తుల ఎదురు చూపులు చూస్తారు.

ఇక ఆ జగన్నాథుడిని దర్శించుకునే క్షణం ఎప్పుడెప్పుడా అనితహతహలాడిపోతుంటారు భక్తులు. దాదాపు ఐదడుగుల ఏడంగుళాల ఎత్తుండే జగన్నాథుడి విగ్రహాన్ని ఆలయ ప్రాంగణంలో నుంచి బయటికి తీసుకువస్తుండ గానే " జయహో జగన్నాథా " అంటూ భక్తిపారవశ్యంతో జయజయధ్వానాలు చేస్తారు. ఇలా మూడు విగ్రహాలనూ రథాలపై కూర్చుండబెట్టే వేడుకను " పహాండీ " అంటారు. ఈ దశలో కులమత భేదాలు లేకుండా అందరూ జగన్నాథుడి విగ్రహాన్ని తాకవచ్చు. ఈ మూడు విగ్రహాలనూ తీసుకువచ్చేవారిని దైత్యులు అంటారు. వీరు ఇంద్రద్యుమ్న మహారాజుకన్నా ముందే ఆ జగన్నాథుడిని నీలమాధవుడి రూపంలో అర్చించిన సవరతెగ రాజు విశ్వావసు వారసులు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ఊరేగింపు నిమిత్తం మూలవిరాట్టులను అంతరాలయం నుంచి బయటికి తీసుకువచ్చి రథాల మీద ప్రతిష్ఠింపచేసే అరత వీరికి మాత్రమే ఉంటుంది.బంగారు చీపురుతో శుభ్రం చేసే సంస్థానాదీశులు సుభద్ర, జగన్నాథ, బలభద్రులు రథారూఢులై యాత్రకు సిద్ధంగా ఉండగా పూరీ సంస్థానాధీశులు అక్కడికి చేరుకుంటాడు. జగన్నాథుడికి నమస్కరించి రథం మీదికి ఎక్కి స్వామి ముంగిట బంగారు చీపురుతో శుభ్రం చేస్తాడు. ఈ వేడుకను " చెరా పహారా " అంటారు. అనంతరం స్వామిపై గంధం నీళ్లు చిలకరించి కిందికి దిగి రథం చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణం చేస్తాడు. ఇదే తరహాలో బలరాముడినీ, సుభద్రాదేవినీ అర్చించి వారి రథాల చుట్టూ కూడా ప్రదక్షిణ చేస్తాడు. అనంతరం రథాలకు తాత్కాలికంగా అమర్చిన తాటిమెట్లను తొలగిస్తారు. ఇక యాత్ర మొదలవడమే తరువాయి.జగన్నాథుడి రథం మీదుండే ప్రధాన పండా నుంచి సూచన రాగానే కస్తూరి కళ్లాపి చల్లి హారతిచ్చి " జై జగన్నాథా " అని పెద్దపెట్టున అరుస్తూ తాళ్లను పట్టుకుని రథాన్ని లాగడం మొదలుపెడతారు. విశాలమైన బోడోదండ అని పిలవబడే ప్రధానమార్గం గుండా ఈ యాత్ర మందగమనంతో సాగుతుంది.

నెమ్మదిగా కదిలే రథం లక్షలాది భక్తజనం నడుమ జగన్నాథుడి రథం అంగుళం అంగుళం చొప్పున చాలా నెమ్మదిగా కదులుతుంది. దీన్నే ఘోషయాత్ర అంటారు. భక్తుల తొక్కిసలాటలో చక్రాలకింద ఎవరైనా పడినా, దారిలో ఏ దుకాణమో అడ్డువచ్చినా రథం వెనకడుగు వేసే ప్రసక్తే ఉండదు. అడ్డొచ్చిన దుకాణాలను కూలగొట్టైనా సరే ముందుకే నడిపిస్తారు.ఈ యాత్ర ఎంత నెమ్మదిగా సాగుతుందంటే జగన్నాథుడి గుడి నుంచి కేవలం మూడు మైళ్ల దూరంలో ఉండే గుండీచా గుడికి చేరుకోవడా నికి దాదాపు పన్నెండుగంటల సమయం పడుతుంది. గుండీచా ఆలయానికి చేరుకున్నాక ఆ రాత్రి బయటే రథాల్లోనే మూలవిరాట్లకు విశ్రాంతినిస్తారు.మర్నాడు ఉదయం మేళతాళాలతో గుడిలోకి తీసుకువెళతారు. వారం రోజులపాటు గుండీచాదేవి ఆతిథ్యం స్వీకరించిన అనంతరం దశమినాడు తిరుగు ప్రయాణం మొదలవుతుంది. దీన్ని " బహుదాయాత్ర " అని అంటారు. ఆ రోజు మధ్యాహ్నానికి మూడు రథాలూ జగన్నాథ ఆలయానికి చేరుకుని గుడిబయటే ఉండిపోతాయి.స్వామి వారిని దర్శించుకునేం దుకు భక్తులు బారులు తీరుతారు.మర్నాడు ఏకాదశినాడు స్వామివార్లను బంగారు ఆభరణాలతో అలంకరిస్తారు. సునావేషగా వ్యవహరించే ఈ వేడుకను చూసేందుకు బారులు తీరుతారు భక్తులు. ద్వాదశినాడు విగ్రహాలను మళ్లీ గర్భగుడిలోని రత్నసింహాస నంపై అలంకరించడంతో యాత్ర పూర్తయినట్లే. యాత్రపేరిట పదిరోజులుగా స్వామి లేని ఆలయం నూతన జవజీవాలు పుంజుకుని కొత్తకళ సంతరించుకుంటుంది. ఇలాంటి ఎన్నో విశిష్టతలూ , భిన్న సంస్కృతులూ, సాంప్రదా యాలు కలగలిసిన ఈ పూరీ జగన్నాథుడిని ఆలయాన్ని ఏటా ఎన్నో లక్షల మంది సందర్శిస్తారు." జగన్నాథ అంటే... లోకానికి నాథుడు" అని అర్థం,ఈ పదం సంస్కృత భాష నుంచి ఉత్పన్నమైంది. ఈ పదానికి ఒడియాలో."తిరిగుతున్న భూమికి ఆశ్రయం వంటి వాడు" అని అర్థం కూడా ఉంది.



## ఘనంగా "రాగుల" శుభకార్యం



**పాచిపెంట పెన్ పవర్ జులై 7**

పాచిపెంట పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న రాగుల సూర్యనారాయణ (బుజ్జి ), దివ్య దంపతులకు ఇటీవల సుపుత్రుడు జన్మించాడు. ఆదివారం వీరి స్వగ్రామం కొటికిపెంటలో నామకరణం శుభకార్యం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యం సెవెంత్ డే దేవాలయంలో దైవజనుల సమక్షంలో పాస్టర్. బొబ్బిలి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో దైవీకపర ప్రార్థన పరంగా జరిగింది. ఈ శుభకార్యానికి పోలీస్ అధికారులు, సిబ్బంది, మండల నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ శుభకార్యానికి వచ్చిన వారికి పసందైన విందు ఏర్పాటు చేశారు.

## సుబ్బారావు కుటుంబ సభ్యులకు ఇంటూరి పరామర్శ

**కందుకూరు పెన్ పవర్, జూలై 7**

మండలంలోని కోవూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ రైతు అధ్యక్షులు సీనియర్ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు ఇటీవల మరణించారు. ఆదివారం సాయంత్రం కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కోవూరు గ్రామంలో సుబ్బారావు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సుబ్బారావు మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. సుబ్బారావు పార్టీలో మొదట్నుంచి క్రమశిక్షణ కలిగిన నాయకుడని అన్నారు. సుబ్బారావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కోవూరు గ్రామ పార్టీ అధ్యక్షులు చుంచు హరిబాబు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకట రమణయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుభకార్యములో పాల్గొన్న ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్, జూలై 7:**

కందుకూరు పట్టణం 6వ వార్డులో షేక్ కరిముల్లా, ముస్తఫా కుమారుడు కుమార్తెల అకికా ఫంక్షన్ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు షేక్ మున్న, వార్డు నాయకులు పఠాన్ షౌకత్, పఠాన్ మస్తాన్, మద్దుల నరేంద్ర, రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎం.ఆర్.పీ.ఎస్ జనజాతరకు తరలివెళ్లిన నాయకులు

**గుడ్లూరు, పెన్ పవర్, జులై 07**

దుముడి గ్రామంలో జరగే ఎం.ఆర్.పి.ఎస్ జనజాతరకు మండలం నుండి గుడ్లూరు మండలాధ్యక్షులు గౌడపేరు దానియేలు మాదిగ ఆధ్వర్యంలో స్వర్ణజిపురం గ్రామం నుంచి జీ.సురేష్, జీ.చైతన్య, పీ.యేసోబు. జీ.వినోద్. జీ.నాగేంద్ర తదితరులు తరలివెళ్లారు.

## ఆర్వో ప్లాంట్ ఏర్పాటు కృషి చేస్తా శాసనసభ్యులు ఉగ్ర

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 7**

పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను పరిశీలించారు. ఈసందర్భంగా హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో నెలకొని ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంగారావు, హాస్టల్ వార్డెన్ జయంతి, తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, షరీఫ్, సానికొమ్ము తిరుపతిరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, యువరాజ్, చీకటి వెంకటసుబ్బయ్య, తమ్మినేని వెంకటరెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఫ్యాషన్ డిజైనర్ మాధవి

**కందుకూరు పెన్ పవర్, జూలై 7**

వంద రూపాయలు డబ్బుల కోసం మోసాలు చేసే నేటి రోజుల్లో 60 వేల రూపాయల బంగారు చైన్ దొరికితే ఆ చైను పోగొట్టుకున్న వారికి కందుకూరు టి ఆర్ ఆర్ కళాశాల వద్ద ఉన్న ఫ్యాషన్ డిజైనర్ కే మాధవి బంగారు చైనును పర్సును బాధితులకు అందజేసి ఆమె నిజాయితీని చాటుకుంది. వివరాల్లోకి వెళితే చేజర్ల గ్రామానికి చెందిన నెల్లూరు సిటీలో వీఆర్ఏ గా పనిచేస్తున్న కుర్రా శ్రీహరి కందుకూరు టిఆర్ఆర్ కళాశాలలో గ్రూప్ 2 పరీక్షలకు హాజరైన సందర్భంగా తన పర్సును పోగొట్టుకున్నారు. ఆ పర్సు ఫ్యాషన్ డిజైనర్ కే మాధవి వద్దకు శనివారం చేరింది. మధు పెయింట్స్ యజమాని చల్లా మధు సహకారంతో ఆమె వాట్సాప్ గ్రూపులో పెట్టించింది. ఆ విషయం తెలుసుకున్న శ్రీహరి వెంటనే నెల్లూరు నుంచి కందుకూరు వచ్చి మాధవి ఇంటి వద్దకు వెళ్లి ఆ పర్సును చైన్ ను ఆమె చేతుల మీదుగా తీసుకున్నారు. ఫ్యాషన్ డిజైనర్ మాధవికి,ధన్యవాదాలు తెలిపారు.సమాచారం అందజేసిన చల్లా మధు ధన్యవాదాలు తెలిపారు. నేటి రోజుల్లో కూడా ఇలాంటివారు సమాజంలో ఉన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు అన్నారు.